క్లుప్తంగా

గుర్తు తెలియని వృద్ధురాలి మృతి



ఐనవోలు : గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండలంలోని కక్కిరాల పల్లి క్రాస్ రోడ్డు సమీపం లోని వరంగల్–ఖమ్మం రహదారిపై చోటు చేసుకుంది. ఎస్సై వెంకన్న కథనం ప్రకారం.. రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందగా గుర్తు తెలియని వాహనం ఆమెను ఢీకొట్టినట్టు పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. మృతురాలు నాలుగు రోజులుగా ఘటన జరిగిన పరిసరాల్లో సంచ రిస్తున్నట్లు సమీప రైతులు తెలిపారు. ఘటనా స్థలంలో మృతురాలితోపాటు కారు బంపర్‌కు సంబంధించిన వస్తువులు పోలీసులకు లభిం చాయి. మృతురాలికి 60–70 ఏళ్ల వయస్సు ఉంటుందని, రెడ్ కలర్ జాకెట్, గ్రీన్ కలర్ చీర కట్టుకుందని ఎస్సై చెప్పారు. మృతదేహాన్ని ఎవరైనా గుర్తిస్తే సెల్ నంబర్ 8712685244, 8712685030ల్లో సమాచారం ఇవ్వాలని కోరారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై తెలిపారు.

మాజీ ఎంపీటీసీకి నివాళి



శాయంపేట : మండలంలోని కాట్రపల్లి మాజీ ఎంపీటీసీ ఆవుల సాంబయ్యకు మాజీ వైస్ ఎం పీపీ వంగాల నారాయణరెడ్డి నివాళులర్పిం చారు. సాంబయ్య అనారోగ్యంతో బాధప డుతూ పరిస్థితి విషమించి బుధవారం రాత్రి మృతి చెందాడు. గురువారం నాడు అంత్యక్రి యలు నిర్వహించగా తొలుత సాంబయ్య మృ తదేహానికి మాజీ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సాంబయ్య మృతి బాధాకరమన్నారు. సాంబయ్య కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు గౌస్ పాల్గొన్నారు.

పరామర్శ



ఆత్మకూరు : మండలంలోని పెంచికలపేట గ్రామానికి చెందిన కందకట్ల హరీశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుం బాన్ని ఛత్రపతి శివాజీ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధుల బృందం గురువారం పరామర్శిం చింది. అనంతరం 50 కేజీల బియ్యాన్ని సాయంగా అందచేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు అన్న కృష్ణ, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, నాయకులు సముద్రాల రవి, కందకట్ల సదానందం, మంగ రాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

డిప్లొమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

ఖిలా వరంగల్: 2023 –2024 విద్యా సంవత్స రానికి హైదరాబాద్ భారత ప్రభుత్వ సంస్థ సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్స్ ఇంజనీరింగ్, టెక్నాలజీ (సీపెట్ హైద రాబాద్)లో రెండేళ్ల డిప్లొమా, పోస్ట్ డిప్లొమా, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సులకు దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సెంట్రీ ఫర్ స్కిల్లిం గ్ అండ్ టెక్నికల్ సపోర్ట్ (సీఎస్‌టీఎస్) ప్రిన్సిపాల్, డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు, మేనే జర్ ఆంజనేయ శర్మ, ట్రైనింగ్ ఆఫీసర్ జయల క్ష్మి తెలిపారు. పూర్తి వివరాలకు 96772 56436, 80931 40230, 80740 64444 నం బర్లలో సంప్రదించాలని కోరారు.

కేయూలో ఇద్దరికి డాక్టరేట్


వెంకటేష్


రమేష్

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో ఇద్దరి పరిశోధకులకు యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రకటించింది. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో రాపెల్లి వెంకటేష్‌కు డాక్టరేట్ ప్రక టించారు. ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ త్రో మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లా య్‌మెంట్ గ్యారెంటీ స్కీమ్ తెలంగాణ స్టేట్ ఏ కేస్ స్టడీ ఆఫ్ కరీంనగర్ డిస్ట్రిక్ట్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రం థానికి వెంకటేష్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. ఆ విభాగం రిటైర్డ్ ప్రొ ఫెసర్ గాదె పాణి పర్యవేక్షణలో వెంకటేష్ తన పీహెచ్‌డీ పూర్తి చేశారు. కాగా, సోషియాలజీ విభాగం పరిశోధకుడు బోడ రమేష్‌కు డాక్టరే ట్‌ను ప్రకటించారు. చేంజింగ్ ట్రెండ్స్ ఇన్ ట్రైబల్ సొసైటీ సోషియో ఎకనామిక్ అండ్ కల్చరల్ సిస్టమ్ ఆఫ్ లంబడాస్ ఇన్ మహ బూబాబాద్ డిస్ట్రిక్ట్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి బోడ రమే ష్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు మల్లారెడ్డి తెలిపారు. ప్రొఫెసర్ శ్రీనివాస్ పర్యవేక్షణలో రమేష్ తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

- ఘనంగా బీరన్న బోనాలు


శాయంపేట : బోనంతో వస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

శాయంపేట : ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి ఆకాంక్షిం చారు. మండలంలోని మైలారం గ్రామంలో ఆషాఢ మాసం సందర్భంగా యాదవ కులస్తులు గురు వారం వారి కులదైవమైన బీరన్నకు ఘనంగా బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ జ్యోతి పాల్గొని తలపై బోనంతో ఆలయానికి చేరుకుని పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక మహిళలతో కలిసి మొక్కులు చెల్లించి మాట్లాడారు. గ్రామస్తులందరూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని మొక్కుకున్నట్లు తెలిపారు. గ్రామం పాడి పంటలతో తులతూగాలని వేడుకు న్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, గంగుల మనోహర్‌రెడ్డి, సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్, ఎంపీటీసీ గడిపె విజయ విజయ్‌కు మార్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుప తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత


ఆత్మకూరు : పూజ చేస్తున్న వెంకట్రామ్‌రెడ్డి


ఎల్కతుర్తి : బోనాలతో వస్తున్న మహిళలు

ఆత్మకూరు : ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి తెలిపారు. మండల కేం ద్రంలో నిర్వహించిన బీరన్న బోనాలకు ఆయన హాజరై ఆలయంలో పూజలు నిర్వహించి మాట్లా డారు. పరకాల నియోజకవర్గ ప్రజలు సుఖసం తోషాలతో జీవించాలని మొక్కుకున్నట్టు తెలిపారు. తొలుత మహిళలు, ప్రజలు బోనాలతో బీరన్న ఆల యానికి చేరుకుని మొక్కులు చెల్లించారు. కార్యక్ర మంలో పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, నాయకులు పర్వతగిరి రాజు, బయ్య తిరుపతి, కాడ బోయిన రమేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : మండల కేంద్రంలో గొల్లకురుమలు బీరన్న బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళ లు బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుళ్ల నడుమ ఊరేగింపుగా బయల్దేరి బీరన్న ఆలయానికి చెరుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి బీరన్నకు నైవేద్యం సమర్పించారు. సకాలంలో వర్షా లు కురిసి పంటలు బాగా పండాలని మొక్కుకు న్నారు. కార్యక్రమంలో కులపెద్దలు ముద్దరబోయిన వెంకటేశ్ యాదవ్, ఓదెలు, శ్రీను, జంగం సురేశ్, కొమురయ్య, తిరుపతి, చంద్రమౌళి పాల్గొన్నారు.

విశ్వనాథరెడ్డి సేవలు చిరస్మరణీయం


సొసైటీలో మాట్లాడుతున్న అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి


కాశకాలనీలో..

ఎల్కతుర్తి : ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం (సొసైటీ) వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత ఎ. కాశీ విశ్వనాథరెడ్డి రైతులకు అందించిన సేవలు చిరస్మరణీయమని అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నారు. మండ లంలోని ముల్కనూరు సహకార సంఘం ప్రధాన కార్యాలయంలో కాశీ విశ్వనాథరెడ్డి వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా కాశీ విశ్వనాథరెడ్డి చిత్ర పటానికి ప్రవీణ్‌రెడ్డి, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రవీణ్‌రెడ్డి మాట్లాడారు. రైతుల శ్రేయస్సే పరమావధిగా కాశీ విశ్వనాథరెడ్డి పని చేశారని చెప్పారు. సభ్యుల వాటాలు, డిపాజిట్లు దినదినాభివృద్ధి చెందడం వెనుక సభ్యుల ప్రోత్సాహం, సంఘంపై ఉన్న నమ్మ కమే ప్రధాన కారణమని స్పష్టం చేశారు. కాశీ విశ్వ నాథరెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు చీకట్ల రాజయ్య, పాలకవర్గ సభ్యులు ఈర్ల మూగయ్య, బేల కనుకమ్మ, కూన కనుకయ్య, అన్నం తిరుప తిరావు, కంకల భాగ్య, కంది రవీందర్, గజ్జి వీరయ్య, గద్ద అయిలయ్య, మార్పాటి జయపాల్ రెడ్డి, ఆర్ వెంకటరెడ్డి, బానోతు కిషన్, జీఎం మర్పాటి రాంరెడ్డి, అంబాల రాములు పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో మత విద్వేషాలు

కేంద్రంలోని బీజేపీ ప్రజల్లో మత విద్వేషాలను రెచ్చ గొడుతోందని కాంగ్రెస్ పార్టీ నేత, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి మండిపడ్డారు. బక్రీద్ సందర్భంగా భీమదేవరపల్లి మండలంలోని కాశకాలనీలో ఆయన పర్యటించి మాట్లాడారు. బీజేపీ ఐకమత్యంతో ఉన్న ప్రజల మధ్య మత చిచ్చు పెట్టి విభజించే కుట్ర పన్నుతుందని ఆరోపించారు. దేశంలో మత కల్లోలాలు సృష్టిస్తున్న క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్టంపల్లి అయిలయ్య, కేతిరి లక్ష్మారెడ్డి, జిమ్మల భీంరెడ్డి, ఆర్.వెంకటరెడ్డి, రాజిరెడ్డి, మంగ రాంచంద్రం, చవ్వాల బుచ్చయ్య, సతీశ్‌రెడ్డి, గంగయ్య, మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, మౌలానా, వొల్లాల రమేశ్, బొందయ్య, చుక్కయ్య, భాషా, అలీ, హుస్సేన్, జహంగీర్, ఇస్మాయిల్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో స్వాతి నక్షత్ర పూజలు


ఐనవోలు :పూజలు చేస్తున్న అర్చకుడు వంశీ

ఐనవోలు : తొలి ఏకాదశిని పురస్కరించుకుని మం డలంలోని కక్కిరాలపల్లి గ్రామంలోని శ్రీలక్ష్మీనృసిం హ స్వామి ఆలయంలో గురువారం స్వాతి నక్షత్ర పూజలు నిర్వహించారు. స్వాతి నక్షత్రంతోపాటు విష్ణుమూర్తి యోగ నిద్రలోకి వెళ్లే శయన (తొలి) ఏకాదశి రావడంతో అర్చకులు వేడుకలు పూజాది కాలు నిర్వహించారు. అందులో భాగంగా స్వయం భూ లక్ష్మీనృసింహ స్వామి మూల మూర్తికి, గర్భాల యంలో ప్రతిష్ఠించిన లక్ష్మీనృసింహ స్వామి ధ్రువ మూర్తులకు పంచామృతాలు, పండ్ల రసాలతో అర్చ కులు రవి, వంశీ, జయకృష్ణ, వెంకటరత్నం పంచ సూక్త పఠనం చేస్తూ అభిషేకం జరిపించారు. అనం తరం లక్ష్మీ, నృసింహ స్వామి, శ్రీదేవి, భూదేవి, వేం కటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు కల్యాణం జరిపించారు. కల్యాణ దాతగా మార్నేని లక్ష్మణ్‌రావు –యాదలక్ష్మి దంపతులు వ్యవహరించారు. కార్యక్ర మంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఈఓ అద్దంకి నాగేశ్వర్‌రావు, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు–సువర్ణ దంపతు లు, ఉత్సవ కమిటీ చైర్మన్ పబ్బతి సత్యనారాయణ, సర్పంచ్ కంజర్ల రమేశ్, రైతుబంధు మండల కన్వీనర్ మునిగాల సంపత్, కమిటీ సభ్యుడు తాడెం మోహన్, అరూరి భిక్షపతి పాల్గొన్నారు.

కమలాపూర్ : మండలంలోని అన్ని గ్రామాల్లో వేడు కలను నిర్వహించారు. ఆలయాల్లోనూ భక్తులు కుటుంబాలతో సహా పూజల్లో పాల్గొన్నారు.

దామెర : మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో మొదటి పండుగ కావడంతో కుటుంబ సమేతంగా జరుపుకున్నారు.

ఊరూరా బక్రీద్ పండుగ

హనుమకొండ జిల్లా పరిధిలోని పరకాల, శాయంపేట, ఎల్కతుర్తి, దామెర, ఆత్మకూరు, భీమదేవరపల్లి, ధర్మసాగర్, వేలేరు, ఐనవోలు, కమలాపూర్, నడికూడ మండలాల్లో గురువారం ఊరూరా బక్రీద్ వేడుకలు నిర్వహించారు. ముస్లిములు దర్గాల్లో, మసీదుల్లో సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని అలయ్ బలయ్ తెలుపుకున్నారు. ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడ్‌లో రాష్ట్ర రైతు విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పాల్గొని ముస్లింలకు శుభాకాం క్షలు తెలిపారు. –సాక్షి నెట్‌వర్క్


ఎల్కతుర్తి : ఈద్గాలో ప్రార్థన చేస్తున్న ముస్లింలు


శాయంపేటలో..


పరకాలలో..


ఆత్మకూరు : వేడుకల్లో నాగుర్ల వెంకటేశ్వర్లు

కొత్త రోడ్లు.. టిప్పర్లతో ధ్వంసం

- ఆర్ అండ్ బీ అధికారుల నిర్లక్ష్యం


కొత్త మున్సిపాలిటీ రోడ్డులో ధ్వంసమైన రోడ్డు

పరకాల : పట్టణంలోని దామెర చెరువు కట్ట ప్రాంతంలోని ప్లాట్ల యాజమానులు టిప్పర్లతో నిత్యం బయటి ప్రాంతం నుంచి మట్టి తరలిస్తుండటంతో స్థానిక మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా నిర్మించిన తారు రోడ్డు ధ్వంసం అవుతోంది. సుమారు రూ.5 కోట్ల వ్యయంతో పట్టణంలోని ఏసీపీ కార్యాలయం నుంచి కొత్త మున్సిపాలిటీ మీదుగా వెల్లంపల్లి రోడ్డు వరకు కొత్తగా వేసిన తారు రోడ్డు గుంతలమయంగా మారిన దుస్థితి నెలకొంది. తాజాగా వర్షాకాలం ప్రారంభం కావడం తో వాహనాదారులు ఆందోళన చెందుతున్నారు. వర్షం నీళ్లు నిలిస్తే గుంతల లోతు తెలియక ప్రమాదాల బారిన పడే ప్రమాదం ఉందని బెంబేలెత్తుతున్నారు. ఇకనైనా టిప్పర్లకు అడ్డుకట్ట వేసి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసు కోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా


వృద్ధురాలితో మాట్లాడుతున్న శ్రీనివాసచారి

దామెర : ప్రజలు తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే పరకాలను అభివృద్ధి చేస్తానని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గన్నోజు శ్రీనివాసచారి తెలిపారు. ×గడప గడపకు గన్నోజు¤ కార్యక్రమం లో భాగంగా మండలంలోని పులుకుర్తి గ్రామంలో గురువారం ఆయన పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో మాట్లాడారు. చేసిన పనులకు బిల్లులు రాక సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకుంటున్న దుస్థితి బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనకు అద్దం పడుతోందని విమర్శించారు. వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, రైతు వేదికలు నిర్మించి నిరుపయోగంగా ఉంచుతూ ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని మండిపడ్డారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన తనకు ఒకసారి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు లక్కం ప్రకాశ్, గంగబోయిన రవీందర్, రేగూరి వెంకట్‌రెడ్డి, దయ్యాల చంద్రమౌళి, బందుల శివ, ఆంజనేయులు, చిద్దురాల రామన్న, సందరి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

గర్భసంచి ఆపరేషన్ అంశంపై సదస్సు


సదస్సుకు హాజరైన సీనియర్, జూనియర్ గైనకాలజిస్టులు

హన్మకొండ చౌరస్తా: హనుమకొండలోని కూరపాటి ఆస్పత్రిలో వరంగల్ ఆబ్స్టెట్రిక్స్, గైనకాలజికల్ సొసైటీ సహకారంతో లాపరోస్కోపీ విధానంలో గర్భసంచి శస్త్రచికిత్స అనే అంశంపై గురువారం అవ గాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత, గైనకాలజిస్టు డాక్టర్ మంజుల అన గాని మాట్లాడుతూ లాపరోస్కోపీ విధానంలో గర్భ సంచి ఆపరేషన్ చేసే ముందు రోగి పూర్తి ఆరోగ్య సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచిం చారు. ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా ఆపరేషన్ విధానం, ఎలా ఎంచుకోవాలి అనే అంశాలపై తమ అనుభవాన్ని జూనియర్ డాక్టర్లకు వివరించారు. అనంతరం, జరిగిన వర్క్‌షాప్‌లో లాపరోస్కోపీ విధానంలో గర్భసంచి ఆపరేషన్ సమయంలో తీసు కోవాల్సిన జాగ్రత్తలు, నూతన ఆపరేషన్ మెళకువ లను లైవ్‌లో చేసి చూపించారు. ఈమేరకు సదస్సు లో పాల్గొని విలువైన సూచనలు, మెళకువలను జూనియర్ గైనకాలజిస్టులకు అందించిన సీనియర్ వైద్యులకు కూరపాటి ఆస్పత్రి యాజమాన్యం డాక్టర్ రాధిక ధన్యవాదాలు తెలిపారు. సదస్సులో వైద్యు లు కూరపాటి రమేష్, అంద్రు నరసింహారెడ్డి, క్రిష్ణకు మారి, జూనియర్ గైనకాలజిస్టులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

హన్మకొండ కల్చరల్: జూలై 3న గురుపౌర్ణమి పుర స్కరించుకుని హనుమకొండలోని ఏషియన్ మాల్ సమీపంలోని సాయిబాబా మందిరంలో ఉత్సవాల కరపత్రాలను దేవాలయ చైర్మన్ మతుకుమల్లి హర గోపాల్ గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమం లో మందిర ధర్మకర్తలు రాకం సదానందం, నిమ్మల శ్రీనివాస్, వాగ్దేవి విద్యాసంస్థల డైరెక్టర్ వాహినీదేవి పాల్గొన్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

కాజీపేట రూరల్: ఇటీవల మృతి చెందిన దర్గా కాజీపేటకు చెందిన పులిచేరు రవి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబీకులు గురువారం ఒక ప్రకటనలో కోరారు. వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 2012లో అప్పటి ప్రభు త్వం 339 ట్రాన్స్‌కో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసి రాతపరీక్ష నిర్వహించి ఫలితాలు ప్రక టించింది. ఈక్రమంలో మెరిట్ లిస్ట్‌లో రవి పేరు ముందు వరుసలో ఉంది. 2017లో మళ్లీ 177 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడింది. ఆ నోటి ఫికేషన్‌పై అభ్యంతరం వ్యక్తం చేసిన 2012లోని అభ్యర్థులు.. హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న ధర్మాసనం 2017లో ఇచ్చిన నోటిఫికేషన్ రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని పాత నోటిఫికే షన్ ప్రకారమే భర్తీ చేయాలని తీర్పును వెలువరిం ది. ఈ తీర్పును వ్యతిరేకిస్తూ 2017 –18లోని అభ్య ర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అప్పటి నుం చి ఇప్పటివరకు సుప్రీంకోర్టు నుంచి తీర్పు రాలేదు. ఉద్యోగం వస్తుందన్న ఆశతో 11ఏళ్లుగా నిరీక్షిస్తూ మానసికంగా మనోవేదనకు గురైన రవి.. ఇటీవల మృతి చెందారు. దాంతో తమ కుటుంబానికి ప్రభు త్వం న్యాయం చేయాలని మృతుడి కుటుంబ సభ్యు లు వేడుకుంటున్నారు.

'మెపా' రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శిగా మల్లిక్



హన్మకొండ: ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యదర్శిగా ప్రముఖ సంగీత దర్శకుడు ఎంవీకే మల్లిక్ ముదిరాజ్ నియమితుల య్యారు. ఈ మేరకు హనుమకొండలోని మెపా కేంద్ర కార్యాలయంలో మల్లిక్‌కు మెపా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ గురువారం నియామక పత్రం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా మల్లిక్‌ను ముదిరాజ్ కులస్తులు, జిల్లా, రాష్ట్ర కార్యవర్గం అభినందించారు. మల్లిక్‌ను నియమిం చడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

బాధిత కుటుంబానికి చేయూత



హన్మకొండ: హనుమకొండ ఎన్జీవోస్ కాలనీ రోడ్డు శ్రీనగర్‌కాలనీ (సౌత్)లో నివసిస్తున్న గుర్ఖా కుటుంబానికి ఆ కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు చేయూతనందించారు. గుర్ఖాగా విధులు నిర్వహిస్తున్న మోతీసింగ్ ఈనెల 18న మృతి చెందగా కాలనీవాసుల ద్వారా విరాళాలు పోగు చేసి కాల నీలో అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మందల రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బెడద అనిల్ కుమార్, కమిటీ సభ్యులు కలిసి రూ.53,400 ఆర్థిక సాయాన్ని గుర్ఖా మోతీసింగ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు సందెల సత్యనారాయణ, కాసర్ల సురేందర్ రెడ్డి, ఎ.చేరాలు, ముత్యాల కుమారస్వామి తదిరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి


మాట్లాడుతున్న నాగుల పవన్ కల్యాణ్

శాయంపేట : భీమ్ ఆర్మీ చీఫ్, ఆజాద్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆజాద్ రావణ్‌పై కాల్పులు జరిపిన నిందితులను కఠినంగా శిక్షిం చాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కల్యాణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్తరప్రదేశ్ లోని సహరాన్‌పూర్‌లో ఒక కార్యక్రమానికి వెళ్లి వస్తుండగా చంద్రశేఖర్‌పై గుర్తు తెలియని వ్యక్తులు తుపాకీలతో కాల్చారని తెలిపారు. దాడి చేసిన వారిని గుర్తించడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైం దని చెప్పారు. మతోన్మాదుల దాడిలో మరోసారి ఆజాద్ గాయపడ్డారని తెలిపారు. ఇకనైనా అక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఆజాద్‌కు జెడ్ క్యాటగిరీ సెక్యూరిటీ కల్పించాలని, నిందితులను కఠినంగా శిక్షించి దాడు లు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు కరుణాకర్, అం బేడ్కర్, రామ్, రాకేశ్, శివ, నాగు, తదితరులు పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్'ను విజయవంతం చేయాలి

- నేడు సన్నాహక సభ


సమావేశంలో మాట్లాడుతున్న ప్రవీణ్

ఐనవోలు : ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్‌తో జులైలో తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఎస్పీ ఇన్‌చార్జ్ కట్కూరి ప్రవీణ్ కోరారు. చలో హైదరాబాద్ విజయవంతం కోసం నేడు (శుక్రవారం) పరకాల లో తలపెట్టిన సన్నాహక సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను బరిగల వెంకటస్వామి ఆధ్వర్యంలో గురువారం ప్రవీణ్ ఆవిష్కరించి మాట్లాడారు. పట్టణంలోని ఎస్సీ ఫంక్షన్ హాల్‌లో సన్నాహక సభ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఎస్సీల వర్గీకరణ జరిగితేనే మాదిగలకు, ఉప కులాలకు భవిష్యత్తు ఉంటుందన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వం లో మాదిగ, ఉపకులాల ప్రజలు ఉద్యమంలో భాగ స్వాములు కావాలని కోరారు. ఐక్యపోరాటాల ద్వారానే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత సాధిం చగలమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ గోలి సుధాకర్, చాతల్ల శివ, వేణు, కొమారి, ఐలయ్య, శ్రీని, చింటు పాల్గొన్నారు.

సన్మానం

ఖిలా వరంగల్: ఉర్సు దర్గా పీఠాధిపతి షోహెబ్ బాబా, శంభు నిపేటకు చెందిన రాష్ట్ర కమిటీ ఉమ్మడి వరం గల్ జిల్లా అధ్యక్షుడు తస్వీర్‌ను ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య సన్మానించారు.